# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
**(రి.నెం.748/టి.డి)**
**<u>సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)</u>**
**COMPLAINT NO.183**
**దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: ఆకెన నరేందర్, రాజన్న సిరిసిల్ల.**

**విషయము:** సిరిసిల్ల సెస్ పరిధిలో 10 హెచ్ లోడ్ కలిగిన సిరిసిల్ల చేనేత మరమగ్గాల(పవర్లూమే) వినియోగదారులకి ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదా 85% సబ్సిడీ కరెంట్ ఇవ్వడం గురించి.

**సమస్య – సలహా**

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| **1** | నా మనవి ఏమనగా, నేను సహకార విద్యుత్ సరఫరా సంఘం కి, సిరిసిల్ల (సెస్) వినియోగదారుడిని, గత మూడు తరాల నుండి సిరిశాల అనే పేరు కలిగిన సిరిసిల్ల ప్రాంతంలో మా పద్మశాలి కులవృత్తిగా మరమగ్గాలతోటి వస్త్రాలని ఉత్పత్తి చేస్తూ ఆసాములుగా జీవిస్తున్నాం. ఈ ప్రాంతంలో కూలికి పనిచేసే ఆసాములు (వస్త్రాలు తయారు చేసే వాడు) ఎంతోమంది ఉన్నారు. సిరిసిల్ల జిల్లలో దాదాపుగా 1850 వస్త్ర ఉత్పత్తి దారులలో 80% మంది (ఆసాములు) 10 హెచ్.వి. లోడ్ కలిగి ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో 1999 సం. నుండి 2001 సం. వరకు 320 మంది చేనేత కార్మికులు ఆకలి చావులతో చనిపోతే అప్పటి ప్రభుత్వం స్పందించి కుటీర పరిశ్రమల LTIV(A) కెటగిరి కింద 5 హెచ్.పి.లోడ్ కు 50% విద్యుత్ సబ్సిడి ఇచ్చారు. ఆ తర్వాత కాలక్రమేణ 2013-14 సంవత్సరములో 10 హెచ్.పి.ల వరకు విద్యుత్ సబ్సిడిని పెందారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కాలక్రమేణ సగటు మనిషి యొక్క జీవన పరిణామాలు మారుతున్న మా బతుకులు మాత్రం మారడం లేదు. మరమగ్గాల పై ఆధారపడి జీవిస్తున్న అసాములకు, కార్మికులకు ఉపాధి లేక ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు.<br>గత సంవత్సరం నవంబర్ నెలలో ఇ.ఆర్.సి. వారు మా చేనేత కుటీర పరిశ్రమకి 25 హెచ్పి వరకు 50% సబ్సిడి కరెంట్ ని పించినారు. ఇది వస్త్ర తయారీ రంగానికి శుభవార్త అయినప్పటికీ, కూలికి పనిచేసి చిన్న ఆసాములకి ఉపయోగం లేదు. వ్యాపారస్తులు సొంతగా పెద్ద ఎత్తున మరమగ్గాలు వేసుకొని వారి వ్యాపారాలు చేసుకుంటారు. కూలికి పనిచేసి అసాములకు (వస్త్రాలు తయారు చేసే వారికి) పని ఇవ్వరు. ఇప్పటికి వల సొంత కార్ఖానాలో పనిచేస్తున్న కార్మికులకు పాలిస్టరీ వస్త్రం పై పెంచిన కూలి అమలు చేస్తున్నారు. కానీ జాబ్ వర్క్ చేసి మాలాంటి ఆసాములకి తక్కువ(పాత) కూలినీ కేటాయిస్తున్నారు. చిన్న చిన్న కార్ఖానాలో పని చేసుకునే కార్మకులు వీళ్ళ పెద్ద కార్ఖానా వైపు మొగ్గుచూపుతున్నారు. ఇక భవిష్యత్తులో మేము కూడా ఉపాధి కోల్పోయే ప్రమాదం పొంది ఉన్నది.. ఈ రకమైన వేతనాల కారణంగా కార్మిక సంఘాలు బందీకు కూడా పిలుపునిచ్చాయి.<br>కావున తమరు దయతో 10 హెచ్ .పి లోడ్ గల మా చిన్న ఆసాముల పై పెద్ద మనసు చేసుకొని ఉచిత కరెంటు ఇవ్వడం లేదా 85% వరకు సబ్సిడీతో కూడుకున్న కరెంటు ఇవ్వాలని కోరుతున్నాము. మరమగ్గాల వస్త్ర ఉత్పత్తి రంగంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా ఉచిత విద్యుత్ లేదా 85% సబ్సిడీ రాయితీ కల్పించాలని మా చిన్న | G.O.MS.NO. 518, తేది:12.10.2001 ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ , గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ప్రకారం పవర్లూమ్ పరిశ్రమ వారు రాష్ట్ర వ్యాప్తంగా 50% టారిఫ్ సబ్సిడీ అమలు చెయ్యబడుతుంది .టారిఫ్ సబ్సిడీ పెంపు అనునది ప్రభుత్వ పరిది లోని అంశం ఒకవేళ ప్రభుత్వం సబ్సిడీ ని 50% నుండి 85% నాకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసినచో అట్టి ఆదేశాల ప్రకారం అమలు చెయ్యబడుతుంది. |

| | | |
|---|---|---|
| | తరహా పరిశ్రమలకు మీ సహాయ సహకార అందించాలని వేడుకుంటున్నాము. | |

పరిపాలనా సంచాలకులు 7/3/24

సెస్ లి॥ సిరిసిల్ల